ప్రజాశక్తి

ఆదివారం 30 నవంబర్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఉయ్యూరు బాలోత్సవంలో జరిగిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు; గుడివాడ బాలోత్సవంలో పాటలు పాడుతున్న చిన్నారులు

భళా...బాలోత్సవం

- ఉయ్యూరు, గుడివాడల్లో ఉత్సాహంగా పాల్గొన్న బాలబాలికలు

వార్తలు 5లో

150 ఆర్‌ఎస్‌కెల ద్వారా ధాన్యం కొనుగోళ్లు : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : జిల్లాలో 150 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు, ఎనికేపాడు తదితర ప్రాంతాల్లో ఆయన శనివారం పర్యటించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి వారితో మాట్లాడారు. ధాన్యం విక్రయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎనికేపాడులోని వీరయ్య రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుత మొత్తం 13,70,700 గోనె సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఖరీఫ్ 2024-25 సీజన్లో నవంబరు వరకు మొత్తం 11,806.720 టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ప్రస్తుతం ఇప్పటికి సుమారు 29 వేల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. 1,450 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

చర్చ లేదు...అంతా రచ్చే...

- జడ్‌పి సమావేశంలో పాలకపక్ష సభ్యులు వర్సెస్ సిఇఒ
- పోడియం ముందు బైఠాయించిన సభ్యులు
- ఒక్క అంశంతోనే ముగిసిన సమావేశం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రజా సమస్యలపై చర్చకు వేదిక కావాల్సిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాలు పాలకపక్ష సభ్యులకు, జిల్లా పరిషత్ అధికారులకు మధ్య ఉన్న అంతర్గత విభేదాలు బయట పెట్టుకోవడానికి వేదికగా మారుతున్నాయి. గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించలేదు. ఈసారీ అదే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా ధాన్యం క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. అన్నదాతలు ధాన్యం అమ్మకాలలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్యలు చర్చించి వారికి న్యాయం జరిగేలా చర్చ జరుగుతుందేమోనని ఎంతో ఆశగా ఎదురు చూసిన అన్నదాతలకు నిరాశే ఎదురైంది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం (మిగతా 2లో)

పోడియం ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న జడ్‌పి పాలకపక్ష సభ్యులు; వేదికపై జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, కలెక్టర్ డి.కె.బాలాజీ, జడ్‌పి సిఇఒ కె.కన్నమనాయుడు తదితరులు

గాంధీనగర్ రెడ్‌క్రాస్ భవనంలో తలసేమియా పిల్లలకు రక్తమార్పిడి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, డాక్టర్ జి.సమరం

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

తలసేమియా పిల్లలకు రక్తమార్పిడి కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు రెడ్‌క్రాస్ సంస్థ చేయూతనిస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్‌టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్‌లోని రోటరీ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో తలస్సేమియా పిల్లలకు ఉచితంగా రక్తం ఎక్కించే కేంద్రాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ... ఐఆర్‌సిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ సమరం తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఇదో మంచి కార్యక్రమమన్నారు. తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు రెడ్‌క్రాస్ నిస్వార్థంగా సేవలందిస్తుందని పేర్కొన్నారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవలను అందించేందుకు కూడా సంస్థ కషిచేస్తోందని తెలిపారు. రెడ్‌క్రాస్ జిల్లా శాఖ బ్లడ్ బ్యాంకు అందిస్తున్న సేవలతోపాటు ఈ బ్లడ్ బ్యాంకు సేవల విస్తతి గురించి డాక్టర్ సమరం వివరించారు. ఐఆర్‌సిఎస్ జిల్లా వైస్ ఛైర్మన్ డాక్టర్ వెలగా జోషి, కార్యదర్శి ఇ.చిట్టిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మదన్, హెమటాలజిస్టు (హెచ్‌సీజీ) హాస్పిటల్ డాక్టర్ అమర్‌నాథ్ పాల్గొన్నారు.

సివిల్స్ ఉచిత శిక్షణ దరఖాస్తులకు గడువు పెంపు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సివిల్ సర్వీసెస్ పరీక్ష ఉచిత శిక్షణ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించామని ఎపి స్టడీ సర్కిల్ ఎన్‌టిఆర్ జిల్లా డైరెక్టర్ కె. లక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన బిసి, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు డిసెంబరు 3వ తేదీలోపు 74-2-1/5, అశోక్ నగర్ డోర్ నెంబర్ :74-2-1/5, పండరీపురం, రోడ్డు నెం 8, విజయవాడ-52007లోని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి, ఎన్టీఆర్ జిల్లా చిరునామాలోని తమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. డిసెంబరు 7న స్క్రీనింగ్ టెస్ట్ జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9966849937, 9505094349, 8688855255 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

తెలుగు, హిందీ సినీ గాన కచేరీ

విజయవాడ : "ఫ్రెండ్స్ ఈవెంట్స్" ఆధ్వర్యంలో శనివారం రాత్రి గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్ లో తెలుగు, హిందీ సినీ సంగీత కచేరీ జరిగింది. వసంత్ కుమార్ (టీమ్ లీడర్), రాపాటి శ్రీనివాస్ (సమన్వయకర్త), ఆర్.ఎల్.బాలాజీ కుమార్ (వ్యాఖ్యానం), బొబ్బిలి మల్లేశ్వరి, స్వాతి, సూర్య, సుమలత, వి.శ్రీనివాస్ తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు పలు తెలుగు, హిందీ సినిమా పాటలు పాడి కార్యక్రమాన్ని రక్తిగట్టించారు.

తేజస్వి కచేరీ, సమాగతి సూపర్ హిట్

విజయవాడ : స్థానిక ప్రవర్ధమాన గాయని లంక తేజస్విని గాత్ర కచేరీ... సమాగతి కార్యక్రమాలు సూపర్ హిట్. శ్రీ సద్గురు సంగీత సభ 32వ వార్షిక సంగీత మహోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి దుర్గాపురంలోని శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నత్య కళాశాల ఆవరణలో జరిగిన ఆరో రోజు కార్యక్రమాలు అత్యంత ఉత్తేజకరంగా సాగాయి. సాఫ్ట్వేర్ ఉద్యోగిని తేజస్వి చిన్నతనంలోనే సంగీతం పట్ల మక్కువ పెంచుకొని.. ప్రముఖ సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ దంపతుల వద్ద శిష్యరికం చేస్తూ స్వతంత్రంగా కచేరీ నిర్వహించే స్థాయికి అంచెలంచెలుగా ఎదగడాన్ని.. ఇప్పటికే ఈ రంగంలో పలు అవార్డులు, ప్రమోషన్లు పొందడాన్ని సంగీత విద్వాంసులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. పవనాత్మజ ఆగచ్ఛ... (నాట రాగం.. ఖండచాపు తాళం.. దీక్షితార్ రచన), వేరెవ్వరే... (లతాంగి రాగం.. ఆది తాళం.. హరినాగభూషణం రచన), మహిత ప్రవద్ధ... (కాంభోజి రాగం.. మిశ్రచాపు తాళం.. త్యాగరాజు రచన), శోభిల్లు సప్తస్వర... (జగన్మోహిని రాగం.. రూపకం తాళం.. త్యాగరాజు రచన) ఇత్యాది కీర్తనలను తేజస్వి హైలీ మెచ్యూర్డ్ గా ఆలపిస్తే వయోలిన్ పై కె. సుబ్రహ్మణ్యేశ్వరరాజు, మదంగంపై కె.కార్తికేయ ఆదినారాయణశర్మ యధాశక్తి సహకారం అందించడంతో కార్యక్రమం ఆద్యంతం శోభిల్లింది. కార్యక్రమంలో రెండో భాగంగా "సమాగతి" ఒడిస్సి - కూచిపూడి జుగల్బంది జరిగింది. "విదుషి" శ్రీవిద్య అంగార సిన్హా (కూచిపూడి), "విదుషి" శుభా నాగరాజన్ పలు ప్రత్యేక, విభిన్న నత్యాలతో విశేషంగా అలరించారు. ఇందులో మరీ ముఖ్యంగా 'మీనాక్షి పంచరత్నం" ఎపిసోడ్ హైలైట్. "సభ" ప్రధాన బాధ్యులు కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

ఎయిడ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలి : డాక్టర్ సమరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : హెచ్‌ఐవి నివారణ, చికిత్స, అవగాహన కార్యక్రమాలను మరింత పెంచాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెరీమ్లో డి.రవి అధ్యక్షతన డిశంబరు 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 4.8 కోట్ల మంది, దేశంలో 25.40 లక్షల మంది హెచ్‌ఐవి బాధితులు ఉన్నారని తెలిపారు. యాంటీ రిట్రోవైరల్ మందులు అందరికీ అందుబాటులో ఉన్నాయన్నారు.

అలరించిన స్వరలయ కచేరీ

విజయవాడ : స్వరలయ, జి.ఎస్.మెలోడీస్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి గాంధీనగర్ వి.హెచ్.గ్రంథాలయంలో "కలకాలం ఇదే పాడనీ" మకుటంతో సినీ సంగీత విభావరి జరిగింది. సంగీత ప్రపంచం గర్వించదగిన మహా మహా గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, జేస్ దాస్ పాడిన అద్భుత పాటలను సత్యవర్ధన్, ఆనంద్, రాజ్ కిషోర్, హేమమాలిని, విష్ణుప్రియ, శ్రేయ తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు పాడి ప్రేక్షకుల్ని అలరించారు. స్వరలయ కార్యదర్శి, గాయకుడు సుసర్ల ప్రభాకర్ వ్యాఖ్యానం కార్యక్రమానికి నిండుదనం చేకూర్చింది.

LOST PASSPORT

I, **POLIMETLA PRASHANTH** S/o.P.Krishna Rao. R/o. D.No.49-1-101/A, Kalavakatta, Gunadala, Vijayawada-520012, NTR Dist, A.P, I have Lost my passport on 22-09-2025, while travelling in Ramarappadu area Limits, Vijayawada. My passport number is **W1080024**. Despite my best efforts, I couldn't find it. If somebody finds it, please contact **9154083402.**

పేరు మార్పు / సవరణ

నేను కె.హేమ, నివాసం : డోర్ నెం. 4-1/28, నాగేశ్వరరావుపేట, బంటుమిల్లి, కృష్ణాజిల్లా.
ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు కె. హేమ అని నమోదు కాబడినది. ఇప్పుడు పేరుమార్పు / సవరణ చేయగా **వడ్డి రమాదేవి** W/o **వడ్డి ప్రసాద్ (Vaddi Ramadevi, W/o Vaddi Prasad)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **వడ్డి రమాదేవి** గా పిలువబడును. ఆధార్‌లో మార్పు కొరకు

పేరు మార్పు / సవరణ

నేను గంజి వెంకట సునీత W/o తోట వెంకట నాగ భూషణం, నివాసం : డోర్ నెం. 4-3/1-104, బంగారయ్య షాపు వీధి, ఈద్గా మహల్ వెనుక, చిట్టినగర్, విజయవాడ.
ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో గంజి వెంకట సునీత గా నమోదు కాబడినది. ఇప్పుడు పేరుమార్పు / సవరణ చేసుకొనగా **తోట వెంకట సునీత** W/o **తోట వెంకట నాగ భూషణం (Thota Venkata Sunitha W/o Thota Venkata Naga Bhushanam)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **తోట వెంకట సునీత**గా పిలువబడును. ఆధార్‌లో మార్పు కొరకు

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GUDIVADA
O.S. No. 254/2024

Between:
Bank of Baroda, Gudivada.
Rep. by Chief Manager, ... Plaintiff
AND
Kollareddy Nagireddy and another
.... Defendants

పై నెంబరు దావాలోని 2వ ప్రతివాది అయిన Kollareddy Sujatha, W/o. Kollareddy Nagireddy, Hindu, aged 64 years, House wife, D.No. 10/154-E4, Rajendra Nagar, Gudivada వారికి శ్రీ కోర్టు వారి ద్వారా పంపిన దావా సమన్లు సర్వ్ కానందున సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు దావాలోని 2వ ప్రతివాది ది. 01-12-2025 వ తేదీన ఉదయం 10-30 గంటలకు కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై నెంబరు దావా పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 01-12-2025

ఇట్లు
శ్రీ జి.యల్.యన్.వి. అప్పాజి,
బి.కామ్,, బి.యల్.
వాది తరపు న్యాయవాది,
గుడివాడ.

ప్రకటన

నా క్లైంటు యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఫిర్యాదినైనవరం గ్రామ కాపురస్తులు సిరిపురపు కృష్ణగారి కుమారుడు సిరిపురపు నాగ శ్రీకాంత్ గారు సంజాయిషీ పొంది. యావన్మందికి తెలియజేయునది, యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పి నైనవరం గ్రామ ఆర్.యస్.నెం.35-2 రు ప్లాటు నెం.38 రు దాఖలా చ.గ. 100.0లు స్థిరాస్తిని తుపాకుల మల్లేశ్వరరావు గారి వలన ది.30-04-2025వ తేదీన, విక్రయ దస్తావేజును వ్రాయించి శ్రీ నున్న సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 2516/2025 రుగా విక్రయ దస్తావేజును రిజిష్టరు చేయించుకొని యున్నారు. దరిమిలా సదరు సిరిపురపు నాగ శ్రీకాంత్ గారు సదరు ఆస్తిని సర్వ హక్కులతో అనుభవించుచూ యుండి యున్నంతలో అన్ని రికార్డులు ఫోటోస్టాట్ నిమిత్తం విజయవాడ, ఆంజనేయవాగు సెంటర్‌కు ఆటోలో వెళ్ళుచుండగా షెడ్యూలు ఆస్తి సంబందించిన నెం.2516/2025రు, నెం. 8776/2023 రు ఒరిజినల్ దస్తావేజులు ఎక్కడో జారిపోయినవి. కావున సదరు పై తెలిపిన ఒరిజనల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లైంట్కు గాని యివ్వవలయును. సదరు ఒరిజినల్ రికార్డును ఉపయోగించి ఎవరైనా ఎట్టి అన్యాక్రాంతములు జరిపినను నా క్లైంటు తీసుకొను యావత్తు సివిల్, క్రిమినల్ చర్యలకు బద్ధులు కాగలరని హెచ్చరించడమైనది. కావున సదరు షెడ్యూలు దాఖలా ఆస్తి విషయమై ఎవరికైనా యెట్టి అభ్యంతరములు వున్న యెడల 7 రోజుల లోగా నాకు గానీ, నా క్లయింట్‌కు లిఖిత పూర్వకముగా తెలియజేయగల నిర్ణయము. తరువాత వచ్చు ఆక్షేపణలు స్వీకరించబడవు.

షెడ్యూలు

యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఫిర్యాది నైనవరం గ్రామ ఆర్.యస్.నెం. 35-2 రు ప్లాటు నెం.38 రు దాఖలా చ.గ.100.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :
తూర్పు: ప్లాటు నెం.47 రు దాఖలా ఆస్తి అ.30.0లు
దక్షిణము:ప్లాటు నెం.39 రు దాఖలా ఆస్తి అ.30.0లు
పడమర: అ.30.0లు వెడల్పు గల రోడ్డు అ.30.0లు
ఉత్తరము : ప్లాటు నెం.37 రు దాఖలా ఆస్తి అ.30.0లు

యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.100.0లు లేక చ.మీ.83.613ర్ల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమున్నూ..,

TORLIKONDA RAMA KRISHNA
M.A., LL.B.., ADVOCATE
#7-134, Venugopalaswamy Temple Street. Nunna, VIJAYAWADA Rural-521 212.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) AT GANNAVARAM
A.S.NO. 10/2025 IN O.S.NO. 85/2019

Between:
Anne Sai Bapuji ... Appellant
AND
1. Kolli Bhagya Lakshmi
2. Akkineni Bharath Kumar
...Respondents

To,
Respondent no: 1
Kolli Bhagya Lakshmi, W/o Kolli Ramesh, aged 49 years, R/o D.No. 3-141, Athkuru Village, Unguturu Mandal, Krishna District.

The respondent no. 1 is hereby called upon to appear in the above mentioned court on 08-12-2025 from 10:30 A.M onwards either in person or through advocate to answer the appeal suit referred to above.

//BY ORDER//

Gannavaram,
30-11-2025.

Sri K.V.Ramana B.com, B.L,
Advocate
Vidya Nagar, Gannavaram,
Mobile: 9908145555

చర్చ లేదు...అంతా రచ్చే...

(మొదటి పేజీ తరువాయి)

మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జరిగింది. అయితే అజెండాలో చర్చించాల్సిన అంశాల కంటే ముందుగానే జడ్‌పి ఛైర్‌పర్సన్ జిల్లాలో జడ్‌పి నిధులతో మంజూరు చేసిన అభివద్ధి పనులు ప్రారంభం కాలేదని, అందువల్ల వాటిని నిలుపుదల చేస్తున్నామని సిఇఒ ఎలా ఉత్తర్వులు ఇస్తారని, దీనిపై ఆయన సమాధానం చెప్పాలని పాలకపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. పాలక వర్గానికి చెప్పకుండా వారి అనుమతి లేకుండా ఇచ్చిన పనులను రద్దు చేసే అధికారం ఆయనకు ఎవరిచ్చారని, కావాలనే ప్రజా ప్రతినిధులను అవమాన పరచాలనే ఉద్దేశంతోనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని, తామంతా ప్రజలతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులమేనన్న విషయాన్ని అధికారులు గుర్తు పెట్టుకోవాలని అన్నారు. మొత్తం 424 అభివద్ధి పనులకు ఆమోదం తెలుపుతూ గతంలో ఉత్తర్వులిచ్చి, ఇప్పుడు అవి ప్రారంభం కానందున రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో సిఇఒ సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. 424 పనుల్లో కొన్ని పనులు పూర్తయ్యాయని, మరికొన్ని జరుగుతున్నాయని అన్నారు. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులు కూడా సిఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేశారని, కానీ అధికారులు పనులు ప్రారంభం కానందున రద్దు చేస్తున్నామని ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకోవాలని వైస్ ఛైర్మన్లు గుడిమళ్ళ కష్ణంరాజు, గరికిపాటి శ్రీదేవి, ఎంపిపిలు, జడ్‌పిటిసి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. పోడియం సభా వేదిక వద్ద బైఠాయించారు. కలెక్టర్ జోక్యం చేసుకుని ఉత్తర్వులు ఉపసంహరించేలా చర్యలు తీసుకోవాలని పాలకసభ్యులు కోరారు. దీనిపై కలెక్టర్ డి.కె.బాలాజీ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నిధుల లభ్యతను బట్టి పూర్తయిన పనులకు, ప్రారంభించిన పనులకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. అసలు ప్రారంభించని పనులకు మాత్రం అనుమతులు ఇవ్వలేమని చెప్పారు. పనులు చేయించుకుని కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా ఉండటం సరైందికాదనే ఉద్దేశంతోనే నిధుల లభ్యత ఆధారంగా పనులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నిధులు అందుబాటులో లేని పరిస్థితుల్లో కొన్నిసార్లు పనులను తాత్కాలికంగా నిలిపివేసి, నిధులు సమకూరినప్పుడు మళ్లీ వాటిని మంజూరు చేస్తామని చెప్పారు. కలెక్టర్ సమాధానంపై సంతప్తి చెందని పాలకవర్గ సభ్యులు ఉత్తర్వులను ఉపసంహరించే వరకూ వెనక్కి తగ్గేది లేదని భీష్మించారు. కలెక్టర్ వైఖరిపై ఛైర్‌పర్సన్, సభ్యులు తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. సిఇఒను కలెక్టర్ వెనకేసుకు వస్తున్నారని ఛైర్‌పర్సన్ వ్యాఖ్యానించారు. ఉపసంహరణ ఉత్తర్వులు ఇవ్వాలని ఇటు పాలకపక్ష సభ్యులు, ఇవ్వడం కుదరదని అటు జిల్లా పరిషత్ సిఇఒ ఇలా ఇదే అంశంపై సాయంత్రం వరకు రచ్చ జరిగింది. ఓ దశలో కలెక్టర్ కూడా ఈ విషయంలో తానేమీ చేయలేని చేతులెత్తేశారు. శాసనమండలి సభ్యులు మొండితోక అరుణకుమార్ మాట్లాడుతూ పనులను నిలిపివేస్తూ ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఇది ప్రజాస్వామ్యమేనా అని అధికారులను ప్రశ్నించారు. ఈ అంశంపై సుదీర్ఘ వాదనల అనంతరం సభ్యుల కోరిక మేరకు జడ్‌పి సిఇఒ సవరణ ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల నివేదిక తయారీ లోపం కారణంగా ఈ సమస్య తలెత్తినట్లు జడ్‌పి సిఇఒ సభ్యులకు వివరించారు. సవరించిన ఉత్తర్వుల ప్రకారం పూర్తయిన పనులు, వివిధ దశల్లో ఉన్న పనులకు నిధులను సమకూరుస్తూ, ప్రారంభం కానీ పనులకు నిధులు లభ్యతను బట్టి జడ్‌పి ఛైర్‌పర్సన్ సూచించిన ప్రకారం ప్రాధాన్యత క్రమంలో మంజూరు చేస్తామని సిఇఒ తెలిపారు. దీంతో వివాదం సద్దుమణిగింది. ఈసమావేశంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, జడ్‌పి సిఇఒ కె.కన్నమనాయుడు, నూజివీడు సబ్ కలెక్టర్ బి వినూత్న, జడ్‌పి డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల ఉమ్మడి కష్ణాజిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, బాపులపాడు

టెండరు ప్రకటన

తేది : 28-11-2025

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామ పంచాయతీ పరిధిలో యీ క్రింది పనిని చేపట్టి పూర్తి చేయుటకు అవసరమగు సామాగ్రి సప్లయ్ నిమిత్తం సీల్డు టెండర్లుల ది. -12-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షరతులు, వివరములు గ్రామపంచాయతీ పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	ధరావత్తు
1.	Providing Electrical Connection to the Poles established by the National Highway Authorities on the Divider From Kavalayya to SN Palem Adda Road for Setting up Central lighting in Bapulapadu Village	Rs. 10,000/-

నోట్ : 1) ఏదైనా కారణంన టెండర్లు తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.
2) గ్రామపంచాయతీలో నిధులు వున్నప్పుడు మాత్రమే ప్రయారిటీ ప్రకారం పేమెంటు చేయబడును.
3) టెండరు షెడ్యూలు టెండరు తేదీకి డిపాజిట్ చెల్లించ్చిన తదుపరి పొందవలెను.

సం/- పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, బాపులపాడు, కృష్ణాజిల్లా.

పేదల సంక్షేమం, అభివృద్ధికి 'యార్లగడ్డ' విశేష కృషి

నేడు కుటుంబరావు సంస్మరణ సభ

పీడిత ప్రజల సంక్షేమం, వారి అభివృద్ధి సమాజ అభ్యుదయమే లక్ష్యంగా చల్లపల్లి మండలం నడకుదురు శివారు నాదెళ్ళవారిపాలెం గ్రామానికి చెందిన యార్లగడ్డ కుటుంబరావు ముందుకు సాగారు. తన తల్లిదండ్రుల వారసత్వాన్ని అందిపుచ్చుకొని కమ్యూనిజం పట్ల ఆకార్షితుడై తుది శ్వాసవిడిచే వరకూ స్వచ్ఛమైన కమ్యూనిస్టుగా తన జీవితాన్ని గడిపారు. కమ్యూనిస్టుగా పీడిత ప్రజల పక్షాన నిలబడి పనిచేశారు. నాదేళ్లవారిపాలెం గ్రామ అభివృద్ధికి పాటుపడ్డారు. గ్రామం వద్ద కెఇబి కాలువ పైవంతెన నిర్మాణానికి ప్రధాన పాత్ర పోషించారు. దళితుల సమస్యలపై నికరంగా నిలబడి పనిచేశారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని జరిగిన పోరాటంలో తనవంతుగా ముందు పీఠిన నిలిచి పోరాడారు. ఇళ్ల స్థలాలను సాధించారు. మాజీ శాసనసభ్యులు పాటూరు రామయ్య సహకారంతో కాలనీ నిర్మాణానికి కృషి చేశారు. నడకుదురు నుండి రాముడుపాలెం వెళ్లే రోడ్డుకు నాటి శాసనసభ్యులు పాటూరు రామయ్య నుండి నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణానికి సహకరించారు. పురిటిగడ్డ పీహెచ్‌సి నిర్మాణంలో భాగస్వామ్యాలయ్యారు. నిరంతరం పేదల పక్షాన నిలబడి పనిచేశారు. దళితులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి జరిగిన ఉద్యమాలు, పోరాటాల్లో తనవంతుగా పాల్గన్నారు. పేదల పక్షాన నిలబడి పనిచేశారు. నడకుదురు పరిసర ప్రాంతాల్లో పేద ప్రజలతో మమేకమై సిపిఎం బలోపేతానికి కషి చేశారు. గ్రామాల్లోనే కాకుండా మండలంలోని ప్రజా సమస్యల కోసం పార్టీ నేతలతో కలిసి పనిచేశారు. ముఖ్యంగా చల్లపల్లి జమీందారు మిగుల భూముల పోరాటం, నివేశ స్థలాల పంపిణీ కోసం జరిగిన పోరాటాల్లో చురుగ్గా పాల్గన్నారు. పాతనడకుదురులో జరిగిన అగ్ని ప్రమాదంలో సరసం కోల్పోయిన బాధితులకు అండగా నిలబడి పాటూరు రామయ్య సహకారంతో పక్కా భవనాల మంజూరుకు తోడ్పడ్డారు. ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూ ఆర్టీసీ కార్మిక సంఘం నాయకుడిగానూ, కార్మికుల సమస్యలు సిఐటియు నేతగానూ పలు ఆందోళనా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గన్నారు. శాసనసభ్యులుగా గుంటూరు బాపనయ్య, పాటూరు రామయ్యల, గుంటూరు ధన సూర్యవతి విజయానికి శక్తివంచన లేకుండా కషి చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాజిల్లా సమగ్రాభివద్ధి పాదయాత్రలో ప్రారంభం నుంచి చివరి వరకూ పాల్గన్నారు. 216ఏ జాతీయ రహదారి కోసం జరిగిన పోరాటంలో మరియు సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన అనేక ఉద్యమాలలో పాల్గన్నారు. కార్మిక, కర్షక నేతగా కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా తాను నమ్మిన సోషలిజం కోసం జరిగే కషిలో నిరంతరం పాల్గంటూనే ఉన్నారు. ఆయన జ్ఞాపకార్థం ఆదివారం జరిగే సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి.ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వరరావు, చల్లపల్లి మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు నాయకులు హాజరుకానున్నారు. సభ నాదెళ్ల వారి పాలెంలో జరుగుతుందనీ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గనాలని సిపిఎం నాయకులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలంలోని నెప్పల్లి వద్ద శనివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొమటి గుంట లాకుకు చెందిన సందోలు నరశింహులు (45) ఉయ్యూరుకు చెందిన పచ్చిగళ్ళ దానియేలులు (25) బైక్ పై కంకిపాడు వైపు వస్తున్న సమయంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టారు. దీంతో అక్కడికక్కడే ఇద్దరు మతిచెందారు. సంఘటన స్థలాన్ని సీఐ మురళీకష్ణ, ఎస్ఐ సందీప్, అదనపు ఎస్ఐ తాతాచార్యులు పరిశీలించారు. కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరం చెరువు ఎదురుగా కుమ్మరుల బజార్లో శనివారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైంది. యర్రాపు వీరాంజనేయులు కు చెందిన సిమెంట్ గోడలపై ఉన్న తాటి ఆకుల ఇంటిలో ప్రమాదం చోటు చేసుకోగా, పైకప్పు పూర్తిగా ధ్వంసమైంది. స్థానికులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ ఇంటిలో వస్తు సామాగ్రి, బీరువాలో సామాన్లు, నగదు, బంగారు అగ్నికి ఆహుతైంది. అవనిగడ్డ అగ్నిమాపక అధికారి సిబ్బందితో కలిసి సంఘటన ప్రదేశాలు చేరుకొని మంటలు వ్యాప్తి చెందకుండా పూర్తిగా ఆపివేశారు. ప్రమాద నష్టం రూ. మూడు లక్షల పైగా ఉంటుందని అంచనా. ప్రమాదానికి విద్యుత్ విద్యుత్ సర్క్యూట్ కారణంగా భావిస్తున్నారు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భావిస్తున్నారు.

మల్లయ్య స్వీట్స్ అధినేతకు పుత్రవియోగం

అంతిమయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : బందరు లడ్డు తయారీకి పేటెంట్ హక్కు కలిగిన సం స్థగా ప్రఖ్యాతి గాంచిన మల్లయ్య స్వీట్స్ అధినేత గౌర వెంకటేశ్వరరావు కుమారుడు జోసెఫ్ పవన్ శుక్రవారం మృతిచెందారు. శనివారం ఉదయం రాష్ట్ర ఎక్సైజ్ భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఉమ్మడి కృష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య జోసఫ్ పవన్ కు ఘనంగా నివాళులర్పించి వెంకటేశ్వరావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. జనసేన పార్టీ మచిలీపట్నం టౌన్ అధ్యక్షులు గడ్డం రాజు, ఇతర నగర ప్రముఖులు, వివిధ హోదాల్లో ఉన్న రాజకీయ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జోసఫ్ పవన్ కు కన్నీటి వీడ్కోలు పలికారు. మృతుడు జోసఫ్ పవన్ ప్రముఖ న్యాయవాదిగా పనిచేస్తూ అందరికీ తలలో నాలుక లాంటివాడు కావడంతో అంతిమయాత్రకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈడేపల్లి శక్తి గుడి సెంటర్ నుండి బైపాస్ రోడ్డు శ్మశాన వాటిక వరకు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మల్లయ్య స్వీట్స్ సిబ్బంది వేలాది మంది అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ లో భాగంగా వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్, ఇందిరా కాలనీలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ బెన్నీ లింగం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అప్పట్లో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలను తీసుకొస్తే అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు వాటిని తుంగలోకి తొక్కటానికి, తన బంధు వర్గానికి పెత్తనదారులకు పగ్గాలు చేతపట్టేలా ఈ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కళాపీఠంలో నాట్యం పరిశీలిస్తున్న విద్యార్థులు

కూచిపూడి కళాపీఠాన్ని సందర్శించిన జడ్‌పి విద్యార్థులు

ప్రజాశక్తి-మొవ్వ : సాంప్రదాయ, ఆధ్యాత్మిక కేంద్రాల పరిశీలనలో భాగంగా శనివారం ఏలూరు జిల్లా నూజివీడు జిల్లాపరిషత్ బాలికల పాఠశాల ప్లస్ (కళాశాల) విద్యార్థినిలు కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠాన్ని సందర్శించారు. నాటి నేటి నిష్ణాతులైన కళాకారుల చిత్రపటాలను తిలకించారు. వీరికి వారి జీవిత విశేషాలను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ వివరించారు. ఈయనకు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు ఫణి కుమార్ సహకరించారు. అనంతరం విద్యార్థినుల నాట్యాన్ని తిలకించి తమ ఆనందం వ్యక్తపరిచారు. విహారయాత్రలో భాగంగా 150 మంది విద్యార్థినులు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు/ప్రిన్సిపాల్ ఎస్ అనురాధతో పాటు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కూచిపూడి లోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయము, క్షేత్రయ్య ఆరాధ్య దైవమైన మొవ్వ శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, ఘంటసాల బౌద్ధ మ్యూజియం, శ్రీకాకుళం శ్రీకాకుళేశ్వర స్వామి దేవాలయాన్ని, నిమ్మకూరులోని బెల్ కంపెనీ సందర్శించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

ఎల్ఎల్‌బి, బిఎ ఎల్ఎల్‌బి ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి ఎల్ ఎల్ బి 2, బిఏ ఎల్ఎల్‌బి 2, 6 సెమిస్టర్ ఫలితాలను శనివారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీర బ్రహ్మాచారి తెలిపారు. ఎల్ఎల్బి 2 సెమిస్టర్ 261 మంది రాయగా 77.78 ఉత్తీర్ణతా శాతం అని, బీఏ ఎల్ఎల్బీ-2 సెమిస్టర్ 131 మంది రాయగా 87.79 ఉత్తీర్ణతా శాతం అని, బిఏ ఎల్ఎల్బీ- 6 సెమిస్టర్ 85 మంది రాయగా 94.12 ఉత్తీర్ణతా శాతం అని తెలిపారు. పునః మూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు డిసెంబర్ 8, 2025 వరకు వెబ్సైట్‌లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలను వెబ్సైట్ లో www.kru.ac.in పొందుపరిచినట్లు తెలిపారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కోడూరు : మానవసేవే మాధవసేవ అని నమ్మి తన జీవితాన్ని సేవకే అంకితం చేసి ఎందరో అనాధలను చేరదీసి వారికి ప్రేమను పంచిన మాతృమూర్తి మదర్ థెరిసా చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని కోడూరు జీవి అకాడమీ స్కూల్ ప్రిన్సిపల్ దుర్గా అన్నారు. శనివారం నాగాయలంకలోని వృద్ధాశ్రమానికి కోడూరు జీవి అకాడమీ స్కూల్ విద్యార్థులు తీసుకువచ్చిన పండ్లు, బిస్కెట్లు, కూరగాయలు, బియ్యం, వస్త్రాలు, 3000 రూపాయలు నగదు వృద్ధాశ్రమం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా జీవి సంస్థల కోడూరు బ్రాంచ్ ప్రిన్సిపల్ దుర్గా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే నలుగురికి సహాయం చేసే అలవాటును అలవర్చుకోవాలనే సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలను అభినందిస్తున్న దృశ్యం

'స్రవంతి'లో క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-ఉంగుటూరు- (గన్నవరం) : మండల కేంద్రంలోని స్రవంతి ఉన్నత పాఠశాలలో సబ్ జూనియర్ విభాగంలో 4,5 తరగతుల విద్యార్థులకు శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం పి లాస్య, ద్వితీయ స్థానం వై శ్రీ కీర్తి, తతీయ స్థానం పి స్నేహ విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకష్ణ మాట్లాడుతూ డిసెంబర్ లో జూనియర్, సీనియర్ విభాగంలో వ్యాసరచన, వ్యక్తిత్వం, చిత్రలేఖనం అంశాలపై పోటీలు నిర్వహిస్తామని, ఈ పోటీలలో విజేతలగా నిలిచిన వారికి, నేటి క్విజ్ పోటీ విజేతలకు 2026 జనవరి 26వ తేదీ రిపబ్లిక్ డే సందర్భంగా బహుమతుల ప్రదదానోత్సవం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్విజ్ పోటీ విజేతలు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో జంగిల్ క్లియరెన్స్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆదేశాల మేరకు అవనిగడ్డ ఒకటో వార్డులో శనివారం జంగిల్ క్లియరెన్స్ నిర్వహించారు. ఎలవర్తి ఆది ఆధ్వర్యంలో హరిత హాస్పిటల్ నుంచి, అపార్ట్మెంట్ వరకు సిసి రోడ్డుకు ఇరువైపులా బొమ్మల సెంటర్ పరిసరాలు, లంసా బేకరీ పరిసరాల్లో ఇబ్బడి ముప్పిడిగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళపదలను జెసిబి తో తొలగించారు.

కాలుష్య నివారణకు సైకిల్ వాడాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వాయు కాలుష్యం నివారించుటకు ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి అయినా సైకిల్ వాడి వాయు నాణ్యత పెంచాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ నేతత్వంలో కలెక్టరేట్ లోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ తన భద్రత, క్యాంపు సిబ్బందితో కలిసి సైకిల్ పై కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి బయలుదేరి కలెక్టరేట్ కు చేరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి కలెక్టరేట్లో ఈవీఎం గోదాము వెనకవైపు, డిఎస్ఓ, సర్వే భూ రికార్డుల కార్యాలయాల చుట్టుపక్కల చెత్తాచెదారాలను తొలగించారు. డీఎస్ఓ మోహన్ బాబు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, భూ సర్వే రికార్డుల ఏడి ఎం.జోషిలా, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర,సమాచార పౌర సంబంధాల శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్, పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రం చేస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

ప్రజాశక్తి -మైలవరం : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఎల్‌బిఆర్ సిఇ హానరరీ చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి అన్నారు. స్థానిక ఎల్‌బిఆర్ సిఇలో జేఎన్టీయూ కాకినాడ సెంట్రల్ జోన్ వాలీబాల్ ఇంటర్ కాలేజీ ఎట్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములు సహజమని స్నేహభావంతో అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. కాకినాడ జేఎన్టీయూ సెంట్రల్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్లో ఆయా జిల్లాలకు చెందిన 44 ఇంజనీరింగ్ కళాశాలల టీములు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి బాల్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ లక్కిరెడ్డి హనీమిరెడ్డి, జేఎన్టీయూకే, ఐసెట్ కళాశాల ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ అప్పారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవుట్ ఫాల్ డ్రెయిన్ పరిశీలన

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : స్థానిక 46, 47 డివిజన్ డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు, పోతినేడి లోకేష్ శనివారం డివిజన్ పర్యటనలో భాగంగా రాజీవ్‌శర్మ నగర్ అవుట్ ఫాల్ డ్రెయిన్ సమీపంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ శర్మ నగర్‌లోని వీధులు పల్లంగా ఉన్న క్రమంలో డ్రెయిన్ పొంగి మురుగు నీరు ఇళ్లల్లోకి వస్తుందని స్థానిక ప్రజలు నేతల దష్టికి తీసుకువచ్చారు. సమ్యను ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్‌కి ఫోన్‌లో వివరాలు తెలుపుగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో 46, 47 డివిజన్ల టీడీపీ నేతలు కట్ట సాంబయ్య, ధనాల శ్రీను, ఉప్పిడి రాము, మురికి పూడి కోటేశ్వరరావు, దుర్గాసి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గోద్రేజ్ జెర్సీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పాల వినియోగ విధానాలు, సందర్భాలు, ప్రేరణలు ఎలా అభివృద్ధి చెందుతున్నాయో తెలుసుకునేందుకు చేసిన అధ్యయనం 'గోద్రేజ్ జెర్సీ ఇండియా గోద్రేజ్ జెర్సీ ఆవిష్కరించిందనిసంస్థ మార్కెటింగ్ హెడ్ ఎస్.రాజు అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఎనిమిది కీలక నగరాల్లో నిర్వహించిన ఈ పరిశోధన, కొత్త జీవనశైలి ఎంపికలకు అనుగుణంగా పాలు రోజువారీ దినచర్యలలో ఎలా కలిసిపోతాయో వెల్లడించిందన్నారు. దక్షిణ భారతీయులలో 48 శాతం మంది ఎక్కువ సార్లు ఫ్లేవర్డ్ పాలను తాగుతుంటే, మరో 50 శాతం మంది అప్పుడప్పుడు దీనిని తాగుతున్నారని తెలిపారు.

ఎక్సెల్లా గ్లోబల్ ఎడ్యుకేషన్‌తో వెనుకబడిన విద్యార్థులకు సహకారం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎక్సెల్లా గ్లోబల్ ఎడ్యుకేషన్ ప్లాట్ ఫామ్ ద్వారా వెనుకబడిన విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకారం అందిస్తామని ఎక్సెల్లా గ్లోబల్ ఎడ్యుకేషన్ సంస్థ సిఈవో సౌజన్య అన్నారు. ఎక్సెల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామిని శనివారం నగరంలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సిఇఒ సౌజన్య మాట్లాడుతూ ఎక్సెల్లా గ్లోబల్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెనుకబడిన వర్గాల విద్యార్థులను శక్తివంతం చేయడానికి ఉద్దేశించిన సంభావ్య సహకారాల గురించి మంత్రికి వివరించారు. తమ సంస్థ జిఆర్‌ఈ, టోఫెల్, ఐఈఎల్‌టి, పిటిఈ కోసం కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ విద్య కోసం కెరీర్ మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. స్కాలర్‌షిప్ సహా ఆర్థిక ప్రణాళిక సాయం, గ్లోబల్ యూనివర్సిటీ ఆర్టికల్ భాగస్వామ్యాలు నైపుణ్య నిర్మాణ కార్యక్రమాలు అందిస్తున్నామని అన్నారు. నిర్మాణాత్మక మార్గదర్శకత్వం, ప్రపంచ విద్యాపరమైన బహిర్గతం ద్వారా యువతకు పరివర్తన అవకాశాలను సృష్టించడం తమ నిబద్ధత అని తెలిపారు.

ప్లాన్లు లేని నిర్మాణాలు కూల్చివేత

- వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : నగర పరిధిలో గల ప్లాన్ లేని నిర్మాణాలు తొలగించాలని వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ ఆదేశాల మేరకు లబ్బీపేట, పటమటలోని అనాధికార పలు ఇళ్లను, షాపులను పట్టణ ప్రణాళిక శాఖ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు, లేదా భవన మార్పులు, అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భవనానికి ప్లాన్ లేకపోతే అమ్మటం, కొనటం, ఇంటి పన్నులో పేరు మార్పు జరగవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనధికార భవనాలను క్రమబద్ధీకరించుటకు "భవన క్రమబద్ధీకరణ పథకం – 2025 (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్) 2025)'ను అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద 1985 జనవరి 1వ తేదీ తర్వాత నుండి 2025 ఆగస్టు 31వ తేదీ వరకు నిర్మించబడిన అనధికార భవనాలు, ఆమోదిత నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా నిర్మించబడిన అదనపు విస్తరణలు క్రమబద్ధీకరణకు అర్హులు. అర్హులైన భవన యజమానులు పథకం నియమాలు నోటిఫై చేసిన తేదీ ఈ నెల 12 నుండి 2026 మార్చి 11వ తేదీ వరకు తమ దరఖాస్తులను సమర్పించవలసి ఉంటుందన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు బిపిఎస్. ఎపి. జిఒవి. ఇన్ ద్వారా మాత్రమే సమర్పించాలి. దరఖాస్తులను అర్హత కలిగిన లైసెన్స్ టెక్నికల్ పర్సనల్ (ఎల్‌టిపిఎస్) ద్వారా తయారు చేసి, అవసరమైన పత్రాలతో కలిపి ఆన్‌లైన్ మాడ్యూల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. గడువు ముగిసిన తరువాత దరఖాస్తు చేయని వారు లేదా చట్ట విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించేవారిపై ప్రస్తుత చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని కమిషనర్ అన్నారు.

జనసేన ప్రధాన కార్యదర్శి రాముకు సత్కారం

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రాముని శనివారం ఆ పార్టీ కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీ, మరుపిళ్ళ రాజేష్, నాయకులు అత్తులూరి పెదబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం తాళ్లూరి రాముని ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పశ్చిమంలో జనసేన పార్టీ బలోపేతం వంటి అంశాలపై చర్చించారు.

నాణ్యమైన మందులకు చిరునామా 'అపోలో ఫార్మసీ'

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : నాణ్యమైన మందులకు నమ్మకమైన చిరునామాగా అపోలో ఫార్మసీ ఉందని, నాలుగు దశాబ్దాల ఆరోగ్య సేవలో నిబద్ధతకు నిదర్శనం అపోలో ఫార్మసీ అని సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్ పర్సన్ శోభన కామినేని అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. అపోలో ఫార్మసీ నెట్‌వర్క్ ఇప్పుడు ఏడువేల దుకాణాలతో కొత్త అధ్యాయాన్ని లిఖించిందన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో 7వేలవ దుకాణాన్ని ప్రారంభించడంతో ఇది సాకారమైందన్నారు. భారతీయులలో ఎనభై శాతం మంది అపోలో ఫార్మసీకి నలభై నిమిషాల దూరంలోనే ఉంటున్నారని తెలిపారు. రోజుకు పది లక్షలకుపైగా ఆర్డర్లు ఇస్తున్నామన్నారు. అపోలో ఫార్మసీ పరిధి డిజిటల్ ప్లాట్‌ఫామ్ అపోలో 24/7 ద్వారా మరింత బలపడిందన్నారు. ఇదే యాప్ ద్వారా అపోలో వైద్యులతో వర్చువల్ కన్సల్టేషన్లు, డయాగ్నస్టిక్ సేవలు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, కస్టమైజ్డ్ ఇన్సూరెన్స్ సొల్యూషన్లు వంటి అపోలో విస్తత ఆరోగ్య సేవలు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

మహిళా సాధికారతకు కుటుంబమే కేంద్రం

- జీఎస్‌టి స్పెషల్ కమిషనర్ సౌమ్య

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : మహిళా సాధికారత సాధించడానికి కుటుంబమే కేంద్రంగా ఉంటుందని, అక్కడి నుంచే మహిళా వికాసానికి అండదండలు పూర్తిస్థాయిలో లభించాల్సిన అవసరం ఉందని కస్టమ్స్ అండ్ జీఎస్‌టి స్పెషల్ కమిషనర్ నూతలపాటి సౌమ్య అన్నారు. కెబిఎన్ కళాశాల యుజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యాన శనివారం 'ఎక్స్ ప్లోరింగ్ జండర్ ఐడెంటిటీ అండ్ సోషల్ ఛేంజ్ త్రూ ఉమెన్ స్టడీస్' అనే అంశంపై నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ముఖ్య అతిథిగా సౌమ్య పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రవేశిస్తున్నప్పటికీ సమాజంలో నేటికీ స్త్రీ, పురుష భేదం ఉంటోందన్నారు. కుటుంబం, తద్వారా సమాజాభివృద్ధిలో స్త్రీ పురుషుల పాత్ర సమానమేననీ, వారిద్దరూ ఒకరికొకరు సహకరించుకుంటూ జండర్ ఈక్విలిబ్రియమ్ సాధించాలన్నారు. కృష్ణా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.ఉష మాట్లాడుతూ బాల్యదశ నుంచి తగిన ప్రాధాన్యత ఇస్తూ, కుటుంబంలో కుమారుడితో సమానంగా కుమార్తెను చూసినప్పుడు మాత్రమే మహిళ సాధికారత కలిగిన శక్తిగా ఎదగటం సాధ్యమవుతుందన్నారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయం ఉమెన్ స్టడీస్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఆశిత మాట్లాడుతూ మహిళలు ఉద్యోగం చేసినప్పటికీ కుటుంబ బాధ్యతల నుంచి వారికి వెసులుబాటు ఉండకపోవటం మహిళా ప్రగతికి ప్రతిబంధకంగా ఉంటోందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, బిఇడి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్.కనకదుర్గ, ఐక్యుఎసి కోఆర్డినేటర్ షమీమ్, హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు సభలో పాల్గొన్నారు. అనంతరం వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన 80 మంది వివిధ కోణాల్లో మహిళా సాధికారత అంశంపై పరిశోధనా పత్రాలు సమర్పించారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో..

ఉపాధి అధికారుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ శిక్షణా ఉపాధి అధికారుల సమాఖ్య పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, డిగ్రీ ఉపాధి విభాగం అధికారుల శిక్షణా కార్యక్రమం, ప్లేస్‌మెంట్–2025 శనివారం నిర్వహించినట్లు సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వి.సురేంద్ర బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా విచ్చేసి రాష్ట్ర ప్రగతికి ఇటీవల కాలంలో గూగుల్, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఎక్సెంచ్యూర్ వంటి దిగ్గజ కార్పోరేట్ సంస్థలు భారీగా పెట్టుబడులతో ముందడుగు వేస్తున్న తరుణంలో కళాశాలల నుండి లక్షల సంఖ్యలో బయటికి వస్తున్న పట్టభద్రులను ఉద్యోగ సన్నద్ధులుగా తీర్చిదిద్ది రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించటంలో ఉపాధి అధికారుల పాత్ర కీలకమని కొనియాడారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలకు పారిశ్రామిక అవసరాలకు వ్యత్యాసాన్ని తగ్గించటంలో ఉపాధి అధికారులు వారధిగా ఉండాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్న బిజినెస్ ఎక్స్పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఐటీ అసోసియేషన్ ఆఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నే ఇంద్రజిత్, ఇన్ఫోసిస్ విశాఖపట్టణం సెంటర్ హెడ్ నర్రా సురేష్, హెచ్‌సియల్ టెక్నాలజీ విజయవాడ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొర్రా సురేష్ బాబు.. ఉపాధి అధికారులు తమ కళాశాలలో విద్యార్థులు ప్రాంగణ ఎంపికలలో విజయం సాధించటానికి అనుసరించవలసిన ప్రణాళికలు, వ్యూహాలు గురించి మార్గనిర్దేశం చేశారు. పీ.బీ. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేష్, రాష్ట్ర శిక్షణా ఉపాధి అధికారుల సమాఖ్య అధ్యక్షుడు ఎన్వి సురేంద్ర బాబు, పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడేది కాంగ్రెస్సే : ఎంపి నీరజ్ డాంగి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కబంధ హస్తాల నుండి ఈ దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీయేనని ఎఐసిసి పరిశీలకులు, రాజ్యసభ ఎంపి నీరజ్ డాంగి అన్నారు. కొండపల్లిలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ ఆధ్వర్యంలో శనివారం సంస్థాగత నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. ఎఐసిసి ఆదేశానుసారం జిల్లాలో జరుగు సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఎంపి నీరజ్ డాంగి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే పిసిసి పరిశీలకులుగా కొరివి వినయ కుమార్, ఘంటా అంజిబాబు, జేష్ఠ సతీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీరజ్ డాంగి మాట్లాడుతూ దేశ సమగ్రతను, ప్రజాస్వామ్య వ్యవస్థను బిజెపి కేంద్ర ప్రభుత్వం కాలం రాస్తోందని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పీటర్ జోసెఫ్, జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ బి గోపాల కృష్ణ, చిలుకూరు సర్పంచ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి–పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం శివాపురం గ్రామానికి చెందిన లగడపాటి శంకర్ కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని శనివారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి నిత్యాన్నదానం పథకానికి రూ.11,116లు విరాళం అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ నాగేశ్వరరావుకి సంబంధిత చెక్కును అందజేశారు. దాతలకు ఆలయ ఇన్స్పెక్టర్ బద్దల కష్ణమోహన్ అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదం అందజేశారు.

బాలల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

- పామర్రు ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా
- పిల్లలకు కుటుంబ సంబంధాలు నేర్పాలి : మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు
- ఉయ్యూరులో సందడిగా బాలోత్సవం

మాట్లాడుతున్న బొడ్డు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు : బాలబాలికల్లో ఉన్న సృజనాత్మ కతను వెలికి తీసి వారికి సరైన పద్ధతిలో తర్ఫీదునిస్తే వారిలో ఉన్న కళాత్మక గుణం వెలుగు చూస్తుందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార రాజా అన్నారు. శనివారం బాలోత్సవ కమిటీ, శ్రీనివాస విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యాసంస్థల ప్రాంగణంలో ఉయ్యూరు బాలోత్సవం పిల్లల పండుగకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ జీవితానికి చదువు చాలా ముఖ్యమే కానీ పిల్లలు ఒత్తిడితో కష్టపడి కాక ఇష్టపడి చదివే వాతావరణం విద్యాసంస్థల్లో నెలకొల్పాలని విద్యార్థుల అభివృద్ధికి తగ్గట్టుగా సజనాత్మకంగాను జ్ఞానతృష్ణను ప్రోత్సహించే వ్యవస్థ రావాలని ఆయన ఆశించారు. పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు సెల్ ఫోన్లు ఇంటర్నెట్ టీవీల ద్వారా పిల్లలు మరోలోకం వైపు వెళు తున్నారని వాటిని నియంత్రించే దిశలో బాలలపై శ్రద్ధ వహించి అలవాట్ల బారి నుండి రక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో మానవ సంబంధాలు బలహీనపడ్డాయని కుటుంబ సంబంధాలు స్నేహభావాలు కుంచించుకుపోతున్నాయని ఆయన అన్నారు. ఎంతో ఇస్తున్న సమాజం పట్ల సామాజిక చైతన్యం కలిగి ఉండాలని, కులమత తారతమ్యాలు సమసి పోవాలని బొడ్డు నాగేశ్వరరావు ఆకాంక్షించారు. బాలోత్సవ పోటీలలో చిత్రలేఖనం, స్పాట్ డ్రాయింగ్ వ్యాసరచన, స్పెల్‌బి, మ్యాప్ ఐడెంటిఫికేషన్, మట్టితో బొమ్మల తయారీ, మెమొరీ టెస్ట్, వకృత్వం బెస్ట్ ఫ్రం వేస్ట్ పద్యం- భావం తెలుగులో మాట్లాడటం, కథ చెప్పటం వంటి పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. సాంస్కృతిక కళా విభాగాలలో ఏకపాత్రాభినయం విచిత్ర వేషధారణ క్లాసికల్ డాన్స్ దేశభక్తి గేలాపన జానపద నత్యం కోలాటం ఫ్యాన్సీ డ్రెస్ మొదలగు వాటిలో విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస విద్యాసంస్థల అధినేత పరుచూరి శ్రీనివాసరావు బాలయోత్సవ కమిటీ అధ్యక్షులు కాగిత గోపాలకష్ణ కార్యదర్శి పులుసు ఆనంద్ విశ్వమోహన్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ యూటీఎఫ్ నాయకులు హుస్సేన్ అహ్మద్ పివి రమణ కమిటీ నాయకులు ఎన్ గోపాల్ కోసూరు శివ నాగేంద్రం గౌరవ సలహాదారులు టీవీ రామారావు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నూకల సాంబశివరావు ఎండిఓ జివిస్టి శేషగిరిరావు సిహెచ్ కుటుంబ రాజు సీనియర్ జర్నలిస్ట్ వడ్లమూడి పద్మ రత్నం భాస్కరరావు అన్నే సుబ్బారావు బి రాజేష్ బి కీర్తి ఎస్ కే ఇస్మాయిల్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఖమ్మం కొండల బాబు బుల్లయ్య తదితరులు సహకారం అందించారు.

కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

- గుడివాడ బాలోత్సవంలో జిల్లా సివిల్ జడ్జి గాయత్రి

ప్రజాశక్తి - గుడివాడ : ప్రతిఒక్కరి జీవితా నికి చదువు చాలా ముఖ్యమని పిల్లలు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని జిల్లా సివిల్ జడ్జి గాయత్రి సూచించారు. గుడివాడ బాలోత్సవం పిల్లల పండుగ 2025 ఉత్సవాలు మాంటిస్సోరి హైస్కూల్‌లో మొదటిరోజు గుడివాడ బాలోత్సవం కమిటీ అధ్యక్షులు సనకా సుబ్బారావు అధ్యక్షతన శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జడ్జి గాయత్రి పాల్గొని మొదట జాతీయ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మనకు ఎంతో ఇస్తున్న తల్లిదండ్రులు, గురువులకు విలువ ఇవ్వాలని, అలాగే సమాజంలో ఉన్న కొన్ని వింత పోకడలకు దూరంగా ఉండాలన్నారు. గుడివాడ బాలోత్సవం కమిటీ అధ్యక్షులు సనకా సుబ్బారావు మాట్లాడుతూ ఉరుకుల పరుగుల జీవితంలో మానవ సంబంధాలు బలహీన పడ్డాయ న్నారు. పెద్దలకు సాటివారికి సేవ చేయాలన్న భావన కొరబడిందన్నారు. ప్రస్తుతం కుటుంబాలలో పిల్లలు ఎన్ని నేర్చుకున్న వాటిని ప్రదర్శించేందుకు వేదికలు ఉండటం లేదని అందుకే చిన్నారులలో సజనను ప్రోత్సహించడానికి గుడివాడ బాలోత్సవం పిల్లల పండుగను ప్రతి సంవత్సరం నిర్వహించడానికి నిర్ణయించామన్నారు. బాలోత్సవ పోటీలలో చిత్రలేఖనం, స్పాట్ డ్రాయింగ్ వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బాలోత్సవం గౌరవ అధ్యక్షులు క్వాలిటీ ఫీడ్స్ ఎండీ కోగంటి ఆంజనేయులు, రిటైర్ జిల్లా జడ్జ్ అన్నవరపు కోటేశ్వరరావు, రిటైర్డ్ డైట్ ప్రిన్సిపాల్ మన్యం వీరగంగ ఆంజనేయులు, గుడివాడ ఎంఈవో సిహెచ్ రజిని, వీకేఆర్ అండ్ వివిన్బి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ అండ్ కస్పాండెంట్ వేములపల్లి వెంకటేశ్వర కోదండరామయ్య, బాలోత్సవ కమిటీ సెక్రటరీ నున్న ఆంజనేయులు, డాక్టర్ మాగంటి శ్రీనివాస్, డాక్టర్ బండారు శ్యాం కుమార్, వివిధ మండలాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పేదలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. 26 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.15.62 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 455 మందికి రూ.5 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ముగ్గురికి పార్టీ సంక్షేమ నిధి నుండి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాం. కరగ్రహారంకు చెందిన వల్లభనేని మస్తాన్, 13వ డివిజన్ రామానాయుడు పేటకు చెందిన పట్నాల సుబ్బారావు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందినట్లు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివద్ధి రంగంలో అభ్యున్నతి పథంలో నడిపించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇంఛార్జి సోడిశెట్టి బాలాజీ, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ లంకె నారాయణప్రసాద్ , టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి , క్లస్టర్ ఇంఛార్జి పల్లపాటి సుబ్రహ్మణ్యం, టౌన్ పార్టీ ఉపాధ్యక్షులు బచ్చుల అనిల్,పాల్గొన్నారు.

ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-మోపిదేవి : ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక శ్రద్ధ, నిరంతర సమీక్షతో రైతులకు మేలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం మోపిదేవి తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఏయే గ్రామాల్లో ఎంత ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉంది, ఎన్ని గోనె సంచులు కావాలి, ఎన్ని వాహనాలు కావాలి అనే అంశాలపై స్పష్టత కలిగి ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో మండల నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ సిబ్బంది, అనుబంధ శాఖల సిబ్బందితో ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తూ రైతులకు మేలుచేయాలని సూచించారు. తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాథ్, ఎంపీడీఓ జే.స్వర్ణభారతి, మండల వ్యవసాయ శాఖ అధికారిణి హెప్సిబా రాణి, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

వేలంపాట వాయిదా

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం రైతు బజారు ప్రాంగణంలో సైకిల్ స్టాండ్ క్యాంటీన్ నిర్వహణకు జరగవలసిన వేలంపాటలు వాయిదా పడినట్లు ఎస్టేట్ అధికారి లంకే బలి చక్రవర్తి శనివారం తెలిపారు. డిసెంబర్ ఐదో తేదీ జిల్లా వ్యవసాయం వాణిజ్యం మార్కెటింగ్ అధికారి కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు వేలంపాట జరుగుతుందని వివరించారు. ఈ మార్పును గమనించి ఔత్సాహికులైన పాటదారులు వేలంలో పాల్గొనాలని సూచించారు.

ఉద్యోగుల డిమాండ్ల సాధనకు రాజీలేని పోరాటం

- ఎపి ఎన్‌జిఒ నేతలు డిఎస్‌ఎన్.రెడ్డి, పి.రమేష్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఉద్యోగుల హక్కుల సాధనే ఎపి ఎన్‌జిఒ సంఘం ప్రధాన లక్ష్యమని, ఉద్యోగ డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సత్యనారాయణ రెడ్డి, పి.రమేష్ తెలిపారు. పట్టణంలోని ఎన్‌జిఒ హోమ్‌లో ఎపిఎన్‌ఒ అసోసియేషన్ జగ్గయ్యపేట యూనిట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాల్లో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలను పిలిపించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఒక విడత కరువు భత్యం మంజూరు చేసిందని తెలిపారు. దీనితో పాటు 60 రోజుల్లో హెల్త్ కార్డు సేవలను ఉద్యోగులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని, హెల్త్ కార్డులను ఇన్సూరెన్స్ పరిధిలోకి తీసుకురావడానికి సాధ్యసాధ్యాలను పరిశీలిస్తామని ప్రకటించడం హెల్త్ కార్డుల అమలుపై ఉన్న సమస్యలు పరిష్కారానికి దోహదపడుతాయని తెలిపారు. ఉద్యోగులకు సేవలందిస్తున్న ఎపి ఎన్‌జిఒ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు చురుకైన పాత్ర పోషించడానికి నాయకులందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం ఎన్‌జివో అసోసియేషన్ జగ్గయపేట తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఆరెపల్లి కుమార్, సహాధ్యక్షులుగా బి.వెంకట్రావు, ఉపాధ్యక్షులుగా ఎం.విజయవర్ధన్, బి.పుల్లారావు, పి.ధనుంజయ్, కార్యదర్శిగా టి.బాబూరావు, సంయుక్త కార్యదర్శులుగా ఎం.వామననాయక్, కె.అశ్విని ప్రసాద్, ఎస్ కె మహబూబ్ సుభాని, మహిళా సంయుక్త కార్యదర్శిగా బి.ఉషారాణి, కోశాధికారిగా వి.శివకోటేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామకృష్ణ, సహాయ ఎన్నికల అధికారి నజీరుద్దీన్ ప్రకటించారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేమూరి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం.రాజుబాబు, ఆర్ శ్రీనివాసరావు, కంచికచర్ల యూనిట్ అధ్యక్షులు కె.శివారెడ్డి,ఉద్యోగులు పాల్గొన్నారు.

జెండర్ క్యాంపెయిన్ డ్రైవ్ ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్‌లోని జాకీర్ హుస్సేన్ కాలేజీ రోడ్‌లో శనివారం ఎపి దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో జెండర్ క్యాంపెయిన్ డ్రైవ్ నిర్వహించారు. ఎపిఎస్ఇబి ఎస్‌సిఎస్‌టి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏవీ కిరణ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎపి దళిత స్త్రీ శక్తి నేత గెడ్డం ఝాన్సీ ముఖ్య అతిథిగా పాల్గొని జెండర్ సమానత్వంపై ప్రసంగించారు. మహిళలు విద్య, అభివృద్ధి, నిర్ణయాలు తీసుకునే హక్కుల్లో సమాన స్థానం కలిగి ఉండాలని, ప్రతి కుటుంబం, సమాజం మహిళల ఎదుగుదలకు ప్రోత్సాహం అందించాలని ఆమె ఆకాంక్షించారు. మహిళలపై హింస, వివక్ష, అన్యాయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు బి.కాంతారావు, సిహెచ్.వి.ఎస్.నారాయణ, టి.మణిబాబు, క్రాంతికుమార్ పాల్గొని మహిళా శక్తీకరణ, సమానత్వం, సామాజిక న్యాయంపై సూచనలు అందించారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-గంపలగూడెం : ప్రభుత్వ ఉపాధ్యాయులకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల స్థాయిలో త్రో బాల్ పోటీలు నిర్వహించి, డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎస్ పిడి బంక రాంబాబు తెలిపారు. మొదటి రోజైన శనివారం త్రో బాల్ పోటీలు నిర్వహించినట్లు నిర్వహించినట్లు తెలిపారు. రెండవ రోజైన ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించి, డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ పోటీలను గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ ప్రారంభించగా, జిల్లా తెలుగు రైతు విభాగ అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు మానికొండ రామకష్ణ, సీనియర్ నాయకులు రేగళ్ల వీరారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-చందర్లపాడు: మండలంలోని చింతలపాడు గ్రామంలో నూకేశ్వరి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా దేవాలయాన్ని శనివారం డిసిపి బి.లక్ష్మీనారాయణ, ఎసిపి తిలక్, నందిగామ రూరల్ సిఐడి చవాన్ శనివారం గ్రామంలో పర్యటించారు. తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించి కమిటీ వారికి పలు సూచనలు చేశారు. తిరునాళ్ల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు ఎస్ఐ ధర్మరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగు పద్ధతులపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు, కెవికె శాస్త్రవేత్తలు మండలంలోని గండ్రాయి, మల్కాపురం గ్రామాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎడిఎ సి.భవాని మాట్లాడుతూ జగ్గయ్యపేట డివిజన్ పరిధిలో ఇప్పటికే 20 శాతం విస్తీర్ణంలో వరి కోతలు పూర్తికాగా.. దిత్వా తుఫాను నేపథ్యంలో వచ్చే రెండు, మూడు రోజులలో వరి కోతలు చేపట్టకుండా వాయిదా వేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు నేరుగా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్మాలని తెలిపారు. అదేవిధంగా జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్‌లో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఆర్‌డిఒ కె.బాలకష్ణ పరిశీలించారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించుటకు చేసిన ఏర్పాట్లపై వ్యవసాయ శాఖ, రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ భవాని, తహశీల్దార్ మనోహర్, రైతులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవతా మూర్తుల బొమ్మలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలోకి రాగానే ఆధ్యాత్మికత ఉట్టిపడేలా గోడలపై పలు దేవతామూర్తుల బొమ్మలు ఏర్పాటు చేస్తున్నారు. కళాకారులతో బొమ్మలు గీస్తుండటంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు మరింత ఆధ్యాత్మిక కలిగేలా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-కంచికచర్ల : రోడ్డుపై ప్రయాణించేటప్పుడు భద్రతా నియమాలు పాటించాలని కంచికచర్ల ఎస్ఐ విశ్వనాథ్, నందిగామ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ వాహనదారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మండలంలోని కీసర టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు శనివారం అవగాహనా కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టోల్ గేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు సిసి కెమెరాలు వితరణ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పొలంపల్లి గ్రామంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలకు టిడిపి నాయకులు దారేల్లి చిరంజీవి శనివారం సిసి కెమెరాలు అందించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు పొలంపల్లి సొసైటీ అధ్యక్షులు మన్నే బాలకృష్ణ ముందుండి నడిపించటం తమకు మరింత ఉత్సాహం ఇస్తుందని, ఆయన ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మన్నే బ్రదర్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థికి సత్కారం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

మాక్ అసెంబ్లీలో జగ్గయ్యపేట నియోజకవర్గం స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఎంజెపి పాఠశాల విద్యార్థి ఎన్ వెంకటేష్‌ను ఎంఇఒ నాగరాజు ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వెంకటేష్ వ్యక్తిగత కారణాలవల్ల మాక్ అసెంబ్లీలో పాల్గొనలేకపోయాడు. వెంకటేష్ ప్రతిభను గుర్తించి మండల విద్యాశాఖ అధికారి నాగరాజు నాయక్ పాఠశాలకు వెళ్లి సత్కరించారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జరీనా సిఆర్‌పిలు వై.రవిబాబు, అజ్మీర్, రాంప్రసాద్, టి వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలను మెరుగు పర్చడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి ఇఎల్‌సి కేశవరావు సూచించారు. ఏ.కొండూరు మండలం కోడూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించి విద్యార్థుల పఠన, మౌఖిక నైపుణ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం.రాం ప్రదీప్, ఉపాధ్యాయినులు వి.తేజస్విని, వి.జయశ్రీ, టి.సుప్రియ పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పెనుగొండ పేరును 'వాసవి పెనుగొండ'గా మార్చినందుకు శ్రీ వాసవి సేవా సమితి జగ్గయ్యపేట ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద శనివారం సిఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాల అభిషేకం చేశారు. నారా లోకేష్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ దండి రాకేష్‌లకు కృతజ్ఞతలు చేశారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ తాడేపల్లి సోమేశ్వరరావు, గోల్డ్ షాప్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జునరావు, శ్రీ వాసవి సేవా సమితి రాష్ట కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు పేరూరి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో గల గంటేల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవలందించిన ఇద్దరు ఉపాధ్యాయులు జి.వి.నరసింహారావు, కంచేటి హనుమంతరావు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని ఉపాధ్యాయులను సత్కరించి, వారి సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయ వృత్తి పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ కంచేటి గీతారాణి, స్కూలు యాజమాన్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
7
ఆదివారం 30 నవంబరు 2025

విద్యార్థిని పల్లవికి సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి : అమరావతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గం నుండి పాల్గొన్న చల్లపల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని డి. పల్లవిని చల్లపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి,ఈవో పీవీ మాధవేంద్రరావు, విద్యార్థికి అభినందనలు తెలిపి దుస్సాలువతో సత్కరించి పుస్తకాలు స్టేషనరీ బహుకరించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్ ,ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయి నీలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

యార్డు వద్ద ఎఎంసి చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు

ఎఎంసి చైర్మన్ చొరవతో మార్కెట్ యార్డులో ధాన్యం నిల్వ

ప్రజాశక్తి-అవనిగడ్డ : తుపాను నేపథ్యంలో తుంగలవారిపాలెం వంతెన దగ్గర రైతులు ధాన్యాన్ని గోనెసంచులతో ఎత్తుకొని సిద్ధంగా ఉండగా వ్యాపారులు వాటిని తిరస్కరించడంతో, దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ఆదుకునేందుకు ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ముందుకు వచ్చారు. వెస్ట్ గోదావరిలోని రైసు మిల్లు వారు నాగాయలంక ఎమ్మార్వో సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్ ద్వారా రైతులకు గోనే సంచులు కూడా అప్పగించారు. తీరా రైతులు సంచుల్లోకెత్తిన 500 బస్తాలధాన్యాన్ని వాతావరణ పరిస్థితులు సరిగా లేవని వాటిని తరలించకపోయేందుకు సిద్ధపడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. విషయం తెలుసుకున్న ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు రైతుల వద్దకు వచ్చి సంచుల్లోకెత్తిన ధాన్యాన్ని నాగాయలంకలోని మార్కెట్ యార్డులో నిలువ చేసుకోవాలని చెప్పడంతో రైతులు యార్డులో నిల్వ చేసుకున్నారు.

పరిశ్రమలకు రిజిస్ట్రేషన్ నమోదు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఔత్సాహిక పారిశ్రామి కవేత్తలను ప్రోత్సహించేందుకు, వారికి వివిధ రాయితీలు అందించేందుకు ఉద్యం రిజిస్ట్రేషన్ సహకరిస్తుందని పరిశ్రమల ప్రొత్సాక అధికారి నాగేంద్ర భూపాల్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో సూక్ష్మ,చిన్న, మధ్యతరగతి వ్యాపారస్తులకు ఆయన ఉద్యం రిజిస్ట్రేషన్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారస్తులను ముందుకు నడిపించేందుకు వివిధ రాయితీలతో కూడిన ప్రోత్సాహకాలను అందిస్తుందని, అందుకు ప్రతి ఒక్కరూ ఉద్యం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మద్దాల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి ఉపాధ్యాయుల ఆట్ల పోటీలను ఎంఈఓ ఎన్ శివశంక రరావు ప్రారంభించారు. శనివారం ఉత్సాహంగా ఆటల పోటీలు ప్రారంభం కాగా మెన్ టీచర్స్కు క్రికెట్ పోటీలు, ఉమెన్ టీచర్స్ కు త్రో బాల్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో గెలుపొందిన ఉపాధ్యాయులు డిసెంబర్ 13,14 తేదీలలో జరిగే డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎంఈఓ -2 ఏ పిచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్, శ్రీకాంత్, వీర కుమార్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రదర్శన

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం మండలం కేంద్రంలో సిపిఎం గన్నవరం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, విద్యుత్ ప్రవేటికరణ ఆపాలని నినాదాలు చేస్తూ శనివారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకించవ లసిన అవసరం ఉందని అన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టడం అంటే విధ్యుత్ వినియోగదారుల మెడలకు ఉరితాడు వేయడమేనని అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు, లోకేష్‌లు స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండి అని చెప్పి ప్రజలకు పిలుపునిచ్చారని, అదే చంద్రబాబు, లోకేష్ లు నేడు అధికారంలోకి వచ్చి అదే స్మార్ట్ మీటర్లని ప్రతి ఇంటికి బిగించాలని ప్రతి ఒక్కరినీ బెదిరించి మరీ స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశు ద్ధి ఉంటే తక్షణమే స్మార్ట్ మీటర్లను ప్రజలకు బలవంతంగా అంటగంటడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బెజవాడ తాతబ్బాయి, సురగాని సాంబశివ రావు, మిరప నాగేశ్వరావు, బాబావలి, పాలడుగు శ్రీమన్నారాయణ, చల్లా సాంబశివరావు పాల్గొన్నారు.

పోస్టరు ఆవిష్కరిస్తున్న దృశ్యం

కృష్ణాతరంగ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణాతరంగ్ 2025 పోస్టర్‌ను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ తన చాంబర్‌లో శనివారం ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు పోటీల వివరాలు తెలియచేసే షెడ్యూల్‌తో పోస్టర్ రూపొందించారు. ఈ కార్యక్రమంలో కష్ణాతరంగ్ 2025 కన్వీనర్ ఆచార్య దిలీప్, కోశాధికారి డా. నవీన లావణ్య లత, కో కన్వీనర్ డా. సుశీల, ఆహ్వాన కమిటీ సభ్యులు డా. సుజాత, డా. అనిల్, పిఆర్ఓ మత్తే నాగరాజ్ లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలం పెదపూడి అంబేద్కర్ నగర్‌కు చెందిన చిగురుపల్లి బాలసుబ్రమణ్యం కుమార్తె అనారోగ్య కారణంతో బాధపడుతుండగా సమాచారం తెలుసుకున్న శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా వారికి పి4పథకం ద్వారా మూడువేలరూపాయల ఆర్థికసహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరంకి తులసీదాస్ ఆ గ్రామ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

ప్రజాశక్తి-చల్లపల్లి : తుఫాను భయంతో రైతులు దళారీలను ఆశ్రయించి నష్టపోవద్దని చల్లపల్లి మండల వ్యవసాయ అధికారి కే మురళీకృష్ణ తెలిపారు. ధాన్యం తరలించడానికి కావలసిన గోనే సంచులు, 1354 పైగా వాహనాలు, అత్యవసర పరిస్థితుల్లో పంటలను కప్పి రక్షించుకోవడానికి తార్పాలిన్ పట్టాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. వరి పంట కోసి 20 శాతం తేమ ఉన్న ధాన్యము ప్రథమ ప్రాధాన్యతతో మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కొంతమంది రైతులు తయారుకానీ పంటను హడావుడిగా కోస్తున్నారనీ, తయారు కాని ధాన్యం తీసుకోరని, తీసుకున్నా తక్కువ ధర వస్తుందని రైతులు గమనించాలన్నారు. ధాన్యం కొనుగోలులో సమస్యలు ఉంటే వెంటనే ఏవో, తాసిల్దార్లను సంప్రదించాలని కోరారు.

ధాన్యం కొనుగోలపై సమీక్ష: చల్లపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు తీరుతున్నలపై నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు శనివారం చల్లపల్లి తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వహణదారులు, సొసైటీ సీఈఓ లు, రైస్ మిల్లర్లు, వీఎఎ లతో సమావేశమై క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదుగుతున్నాయా, మిల్లర్ల నుండి సహకారం అందుతుందా, ఇత్యాది వివరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నిబంధనలు సడలించి ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి : రైతు సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి మండలంలో పెందుర్రు, జానకిరాంపురం, జయపురం, ఆముదాలపల్లి, ములపర్రు గ్రామాల్లోనూ కత్తివెన్ను మండలంలో చెరుకుమిల్లి, ఎండపల్లి తదితర గ్రామాలో నాయకులు పర్యటించారు. బంటుమిల్లి, కృత్తివెన్ను, పెదపారపూడి, నందివాడ , గుడ్లవల్లేరు తదితర మండలాల్లో వరి కోత మిషన్లు అందుబాటులో లేక వరి కోతలు వాయిదా వేసుకోవాల్సి వస్తుందని,అలాగేకోత మిషన్ ధరలు విపరీతంగా పెంచడం వల్ల రైతులు, కౌలు రైతులకు గోరుచుట్టు మీద రోకటి పోటులాగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇలాంటి సంధిగ్ధ పరిస్థితుల్లో నియమ నిబంధనలను సడలించి ,రంగు మారిన, తేమశాతం అధికంగాను, మానుగాయితో గుర్రైన ధాన్యాన్ని కూడా ఎమ్మెస్పీ ధరకే కొనుగోలు చేసి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, రైతు నాయకులు వెంట్రపాటి శ్యామసుందర్, చిటికినేని నాగమల్లి, కె.ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండలం పరిధిలోని పెదపోలు హైవే రోడ్డుపై రైతులు ఆరబోసిన ధాన్యం శనివారం కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు పరిశీలించారు. అనంతర మాట్లాడుతూ మిల్లులు వద్ద సంచులను ఎక్కువ ఏర్పాటు చేసి రైతులకు సహకరించాలన్నారు. మండల కౌలు రైతు సంఘం కార్యదర్శి మరీదు సురేష్, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బెజవాడ నాగేశ్వరరావు, సహదేవుడు, మద్దాల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** మండలంలోని వెలీబోలువెలివోలు, నడకుదురు యార్లగడ్డ గ్రామాలలో పర్యటించి, రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని రైతు సంఘం కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి యద్దనపూడి మధు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తేమశాతంతో సంబంధం లేకుండా వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పర్యటనలో మలెంపాటి రంగారావు, రైతులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మోపిదేవిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న దృశ్యం



విరాళం అందజేస్తున్న దృశ్యం

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక పాటిమీద గల జగన్నాధపురంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన, దూరప్రాంత భక్తులకు నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమానికి శాశ్వత అన్నదానం పథకం కింద లక్ష్మీ కంప్యూటర్స్ అదినేత పొట్లూరు గోపాలరావు, ఆయన కుటుంబ సభ్యులు రూ.10,116 చెక్కును అందజేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కందులు వేణుగోపాలరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు, ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్(చిట్టిబాబు) సభ్యులు వేదాంతం కష్ణవేణి, టిడిపి నాయకులు చందు శ్రీనివాసరావు, రంగారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చలసాని ఆంజనేయులు

రమణగోపాల్‌కు సత్కారం

ప్రజాశక్తి-ఉంగుటూరు (బాపులపాడు) : బాపులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులు గా పని చేస్తూ శనివారం పదవి విరమణ చేసిన మానుకొండ రమణగోపాల్ భావి ఉపాధ్యాయులకు ఆదర్శనీయుడు అని పలువురు కృష్ణా మిల్క్ యూనియన్ (విజయ డైరీ) చైర్మన్ చలసాని ఆంజనేయులు కొనియాడారు. మానవతా రాష్ట్ర కార్యదర్శి మారుబోయిన కోటేశ్వరావు, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్,గుండపనేని ఉమా వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ గరికపాటి శివ శంకర్, మండాది రవీంద్ర కగ్గా శివ, మాజీ ప్రధానోపాధ్యాయులు లలితా కామేశ్వరి, బాలోత్సవ కమిటీ గన్నవరం ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్, జెవివి సభ్యులు దారపురెడ్డి భాస్కరరావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు రమణ గోపాల్ విజయలక్ష్మి దంపతులను శనివారం సన్మానించారు.

తుపాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఘంటసాల : దిత్వా తుఫాన్ ప్రభావిత వర్షాలు కురుస్తాయనే సూచనల నేప థ్యంలో అధికారులు అప్రమత్తం కావాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. శనివారం ఘంటసాల తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కోసి ఆరబెట్టుకున్న ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. వర్షాలు మొదలయ్యే పరిస్థితి ఎదురైతే, తక్షణమే ధాన్యం మొత్తం రైతులు గ్రామాల్లో తమకు అందుబాటులో ఉన్న గిడ్డంగులు, కమ్యూనిటీ భవనాలు, కళ్యాణ మండపాలకు చేర్చుకుని భద్రపరుచుకునేలా వారికి అవగాహన కలిగించి సహకరించాలని సూచించారు. అనంతరం ఘంటసాల మండల పరిధిలోని కొడాలి గ్రామంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, జనసేన మండల అధ్యక్షులు కోన రాజశేఖర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, డీసీ చైర్మన్ అయినంపూడి భానుప్రకాష్ పాల్గొన్నారు.

ప్రజలకు సేవా కేంద్రంగా వేమన సాంస్కృతిక వేదిక

- వేదిక కన్వీనర్ ఎన్ హరినారాయణ

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక రాణిగారితోట సుందరయ్య గ్రంథాలయం ఆవరణలో వేమన సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో హెచ్‌సిజి కేన్సర్ సెంటర్ హాస్పిటల్ వారు శనివారం ఉచిత వైద్య సేవలు అందించారు. పిఎస్‌ఎ, పిఎస్, సిఎ 125 పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సుచరిత హాస్పిటల్ సిబ్బంది, షేక్ ఆసిఫ్ (మార్కెటింగ్) పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 56 మంది పలు రకాల పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వేమన సాంస్కృతిక వేదిక కన్వీనర్ యన్.హరినారాయణ మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి సోకిన కుటుంబాలు కుంగిపోతున్నాయని, పేద, మధ్యతరగతి ప్రజలు ఖర్చులను భరించే పరిస్థితిలో లేరని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి సంవత్సరం బాడి చెకప్ ద్వారా ప్రాథమికంగా నిర్ధారించడం వలన ట్రీట్‌మెంట్ సులభంగా ఉంటుందని అన్నారు. వేమన సాంస్కృతిక వేదిక అన్ని విధాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని, స్వచ్ఛందంగా ఇటువంటి ఆరోగ్య పరీక్షలే కాకుండా, వివిధ సేవా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజల వివిధ కార్యక్రమాలకు వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమన సాంస్కృతిక వేదిక కో కన్వీనర్ తమ్మిన చంద్రశేఖర్, నాయకులు వై.కృష్ణ, అడపా కోటిరెడ్డి, ఈశ్వర్ మోహనరావు, లక్ష్మి తదితరులు పాల్గొని, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆర్‌టిసి కార్మికులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి - తిరువూరు : ఆర్‌టిసికి ఇంధన పొదుపు, అత్యధిక ఆదాయం సమకూర్చిన కార్మికులకు తిరువూరు డిపో మేనేజర్ శనివారం డిపో ఆవరణలో నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. గత అక్టోబర్ నెలలో అత్యధిక కిలో మీటర్లు బస్సు నడిపి డీజిల్‌ను పొదుపుగా వాడిన డ్రైవర్ రామాలమోహనరావు ప్రథమ స్థానం, వి.రేఖానాయక్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు మేనేజర్ ఎ.సుబ్రహ్మణ్యం తెలిపారు. అదే నెలలో అత్యధిక ఆదాయం సాధించిన కండక్టర్లు వై.ఎం.రావు ప్రథమ స్థానం, బి.భాస్కర్ ద్వితీయ స్థానం, జి.పుష్పలత తృతీయ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించి ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇన్‌ఛార్జ్ జీ.వి.నాగమల్లేశ్వరరావు, ట్రాఫిక్ ఇన్‌ఛార్జ్ జె.భగీషా, తదితరులు పాల్గొన్నారు.

టాటా ఇవి చార్జర్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టాటా ఇవి వోల్ట్రాన్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడిన 14 కొత్త టాటా ఇవి మెగాచార్జర్‌లను ప్రారంభిస్తున్నట్లు టాటా మోటార్స్ ప్యాసింజర్స్ వెహికల్స్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలాజి రాజన్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. వినియోగదారులకు టాటా ఇవి సాటిలేని సౌలభ్యం, విశ్వసనీయత, సేవా హామీని అందించడానికి రూపొందించబడ్డాయన్నారు. టాటా ఇవి మెగాచార్జర్ నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా 70కిపైగా కార్యాచరణ సైట్‌లకు తీసుకువెళుతుందన్నారు. టాటా ఈవీ కీలకమైన ఇంటర్‌సిటీ మార్గాలు, పట్టణ హాట్‌స్పాట్‌లలో హైస్పీడ్ ఛార్జింగ్ కారిడార్‌లను ఏర్పాటు చేయడానికి ఛార్జ్ పాయింట్ ఆపరేటర్‌లతో చురుకుగా భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. 2027 నాటికి 500 టాటా ఈవీ మెగాచార్జర్‌లతో సహా 400,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్లను ప్రవేశపెట్టడం కంపెనీ దీర్ఘకాలిక లక్ష్యమని తెలిపారు .

వాడీవేడిగా కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం శనివారం వాడివేడిగా సాగింది. ప్రజా సమస్యలపై కౌన్సిలర్లు వ్యక్తిగత, స్వలాభం కోసం కాకుండా ఎజెండాతో కాకుండా ప్రజల సమస్యలపై కౌన్సిల్ సమావేశం కొనసాగింది. పారిశుధ్యంపై 21వ డివిజన్ అధికార పార్టీ కౌన్సిలర్ జల్లి జ్యోతి ప్రశ్నిస్తూ డివిజన్‌లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, ఈ విధంగా ఉంటే మన మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండని ఏ విధంగా చెప్పుకుంటామని కౌన్సిల్‌లో నిలదీశారు. డివిజన్‌లో సిసి రోడ్డు నిర్మాణం కోసం తొలి సమావేశంలోనే తీర్మానం చేస్తే ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణం ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వీధి లైట్ల సమస్య పరిష్కారం కావడం లేదని సమావేశం దృష్టికి తెచ్చారు. పారిశుధ్యం ఎలా ఉందో చూడాలని సమావేశంలో ప్లకార్డు ప్రదర్శించారు. చెత్త తరలింపు విషయంలో మున్సిపాలిటీ అధికారుల అలక్ష్యం ఎక్కువగా ఉందని 17వ వార్డు కౌన్సిలర్ ముప్పసాని భూలక్ష్మీ ప్రశ్నించారు. తాగునీటి సమస్యపై వైసిపి కౌన్సిలర్ బాడిశ రాజకుమారి కౌన్సిల్‌ను నిలదీశారు. ప్రజలు విటిపిఎస్ బూడిద నీళ్లు తాగుతున్నప్పటికీ ప్రజా ప్రతినిధులుగా మనకు బాధ్యత లేదా? అని వైసిపి కౌన్సిలర్లు గుంజ శ్రీనివాస్, దయాసాగర్ ప్రశ్నించారు. దీనిపై ఛైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ రక్షిత మంచినీరు సరఫరా ప్రస్తుతం ఆర్‌డబ్ల్యూఎస్ పర్యవేక్షిస్తుందని, ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారు పంప్ హౌస్ ప్లాంట్‌ను పరిశీలించి మున్సిపాలిటీకి ప్రత్యేకంగా మంచి నీరు శుద్ధి చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శానిటరీ, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దష్టి పెట్టి పనిచేస్తామని, సమిష్టిగా కృషి చేసి కొండపల్లిని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.

4న బహిరంగ వేలం పాట

ప్రజాశక్తి-విజయవాడ

ఎపిఎస్‌ఆర్‌టిసి విజయవాడ పిఎన్‌బిఎస్ లాజిస్టిక్స్ వారు అన్‌క్లైమ్డ్/ అన్ ఐడెంటిఫైడ్ పార్సిళ్లను వచ్చే నెల 4న ఉదయం 10 గంటల నుంచి విజయాడ పిఎన్‌బిఎస్, ఎటిఎం (కమర్షియల్) ఆఫీసు ఎదురుగా బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ ట్రాఫిక్‌మేనేజర్ (కమర్షియల్) తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... ఈ బహిరంగ వేలం పాటలో ఔత్సాహికులు, వేలం పాటదారులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిపుణ జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన నిపుణ జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చినట్లు ఎన్టీఆర్ జిల్లా మెప్మా పిడి పాతూరి మురళీకృష్ణ ప్రసాద్ తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలో జాబ్ మేళాను శనివారం మున్సిపాలిటీ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ యువతీ యువకులు జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైస్ ఛైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నాలుగు మున్సిపాలిటీల యువతి యువకులు జాబ్ మేళాకు రావడం హర్షించదగిన విషయమన్నారు. కొండపల్లి, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట మునిసిపాలిటీల నుండి 250 మంది యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు జిల్లా పిడి తెలిపారు. ఈ జాబ్ మేళాలో 14 రకాల కంపెనీలు హాజరయ్యాయని, వీటిల్లో 61 మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించినట్లు తెలిపారు.

టీచర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవాల్లో భాగంగా 50వ ఎపి కాలేజీ టీచర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. విజయవాడలోని దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో జరిగిన ఈ పోటీల ప్రారంభ కార్యక్రమంలో కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.రాంజీ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వీరభద్రరావు, సిద్ధార్థ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ మేకా రమేశ్, డాక్టర్ పద్మజ, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మాజీ ఛైర్మన్ అంకమ్మ చౌదరి పాల్గొన్నారు. రెండవరోజు ఆదివారం పోటీలు, బహుమతి ప్రధానోత్సవం పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరుగుతాయి. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అనుబంధ వైద్య, దంత, ఫార్మా, ఇంజనీరింగ్, వ్యవసాయ, న్యాయ, శారీరక విద్య, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల బోధనా సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, వెటరన్ డబుల్స్ (45-55 సంవత్సరాలు), సూపర్ వెటరన్ డబుల్స్ (55 ఏళ్ళ వయసు పైబడిన వారు), మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో జరుగుతున్న పోటీల్లో గెలుపొందిన వారికి ఆదివారం సాయంత్రం బహుమతులు అందజేస్తారు. పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్ నాకౌట్ కమ్ లీగ్ విధానంలో, ఇతర మ్యాచ్‌లు నాకౌట్ ప్రాతిపదికన నిర్వహిస్తున్నట్లు క్రీడా విభాగాధిపతి డాక్టర్ టి.వి.బి.కృష్ణారెడ్డి తెలిపారు.

ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవరచుకొని పేద వారికి సహకారం అందించాలని ఇన్నర్ వీల్ క్లబ్ నేషనల్ అధ్యక్షులు జ్యోతి మహిళాల్ అన్నారు. గాంధీనగర్‌లోని శారద డిగ్రీ కళాశాలలో ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉందని తెలిపారు. ఇన్నర్ వీల్ క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ప్రధానంగా విద్యార్థులకు స్కాలర్షిప్, పుస్తకాలు పంపిణీ, విద్యా సంస్థలలో వాటర్ ప్లేబీతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ మైనర్ వాటర్ ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామనారాయణ మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు శారద డిగ్రీ కళాశాలలో ఉచితంగా విద్యార్థుల కోసం ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేశారని, ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా ఛైర్మన్ జి.అరుణ శ్రీ, జె.మణి ప్రభ, ఎల్. శ్రీ దుర్గ సరోజ, కిరణ్మయి పాల్గొన్నారు.

శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలి : ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ రోడ్, బెంజ్ సర్కిల్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్, రాణి గారి తోట ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అందుకు అనుగుణంగా శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, ఇంజనీరింగ్, హార్టికల్చర్, ప్రజారోగ్య సిబ్బంది సమన్వయంతో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.

'ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్'పై వర్క్‌షాప్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కొత్తపేట పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఏపి మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎంఎస్‌ఎంఇ) డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్‌పై వర్క్ షాప్‌ను శనివారం నిర్వహించారు. విజయవాడ పరిసర ప్రాంతాల పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, పలు కంపెనీల యజమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన రావూరి సుబ్బారావు దత్త, జనరల్ సెక్రటరీ ఎపి చాంబర్స్ రావూరి సుబ్బారావు దత్త, ఆవిష్కరణలను రక్షించడంలో ఇంటెలెక్ట్యువల్ ప్రోపర్టీ రైట్స్ కీలకతను వివరించారు. కొత్త వ్యాపారాలు, ఎంఎస్‌ఎంఇ రంగం, స్టార్టప్స్ వారు భిన్నమైన తమ ఆలోచనలు, డిజైన్లు, టెక్నాలజీలను ఎలా రక్షించుకోవాలో సులభంగా వివరించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా వేదాంతి బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజరీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి రవికిరణ్, జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు, పొట్టి సురేంద్ర కుమార్, కరస్పాండెంట్ చిత్త అమర్ సుధీర్ పాల్గొన్నారు.

పిరమల్ ఫైనాన్స్ విస్తరణకు ప్రణాళిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ రాష్ట్రంలో కార్యకలాపాలను విస్తరించనున్నట్లు సంస్థ సిఇఒ జగదీప్ మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.1.5 లక్షల కోట్లు సాధించడం కంపెనీ లక్ష్యమని తెలిపారు. గృహ రుణాలు, ఎంఎస్‌ఎంఈ ఉత్పత్తుల కోసం రాష్ట్రం అత్యంత ముఖ్యమైన మార్కెట్‌గా కొనసాగుతోందని, 38,000 మందికిపైగా కస్టమర్లకు సేవలందిస్తున్న 30 బ్రాంచ్‌లు సహా రాష్ట్ర వ్యాప్తంగా వైజాగ్, విజయవాడ, రాజమండ్రి, కర్నూలు వంటి నగరాల్లో విస్తరించిన 27 బ్రాంచ్‌ల నెట్‌వర్క్ ఈ లోన్ పోర్ట్‌ఫోలియోను సమర్థంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో విస్తృత అవకాశాలు కనిపిస్తున్నాయని, సెమీ-అర్బన్, కొత్తగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు తమ వృద్ధిని నడిపిస్తున్నాయని తెలిపారు. సాంప్రదాయ పేపర్‌వర్క్ లేని కస్టమర్లకూ సరళమైన, పారదర్శకమైన, నమ్మదగిన క్రెడిట్ పరిష్కారాలను అందించడం తమ లక్ష్యమని తెలిపారు.

పింఛను సొమ్ము స్వాహా

ప్రజాశక్తి-మైలవరం : లబ్ధిదారులకు అందించాల్సిన పింఛను సొమ్మును గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఉద్యోగి స్వాహా చేసిన సంఘటన ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం మైలవరం మండల పరిధి పుల్లూరు గ్రామ సచివాలయం బి2లో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శివ నాగరాజు గత రెండు, మూడు నెలలుగా వివిధ కారణాలతో పింఛన్ తీసుకోని సుమారు రూ.మూడు లక్షలకుపైగా లబ్ధిదారుల సొమ్మును ఎంపిడిఒ కార్యాలయంలో ఇవ్వాల్సి (రిటర్న్) ఉండగా ఆ సొమ్మును స్వాహా చేశాడు. మరి కొంతమంది వద్ద వేలిముద్రలు వేయించుకొని ఫోన్ పే చేస్తానని చెప్పి ఆ సొమ్మును కూడా స్వాహా చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్‌కి మరి కొంతమంది సచివాలయ ఉద్యోగులు సహకరించటంతో రిటర్న్ చేయాల్సిన పింఛన్‌దారుల సొమ్మును స్వాహా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పింఛన్ సొమ్ము స్వాహా చేసిన ఉద్యోగికి సోకాజు నోటీస్‌లు ఇచ్చి ఈ నెల పింఛన్ పంపిణీకి అధికారులు దూరంగా ఉంచినట్లు సమాచారం.